05ATP24_05ATP24.qxd 24-09-2025 PM 11:06 Page 1



## కక్షలు, కార్పణ్యాలు వద్దు...చదువు, అభివృద్ధే ముఖ్యం

-ఏఎస్‌పి రోహిత్‌కుమార్‌చౌదరి



సమావేశంలో మాట్లాడుతున్న ఏఎస్‌పి రోహిత్‌కుమార్‌చౌదరి

పెద్దవడుగూరు, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

కక్షలు, కార్పణ్యాలు వద్దని, చదువు, అభివృద్ధే ముఖ్యమని తాడిపత్రి ఏఎస్‌పి రోహిత్‌కుమార్‌చౌదరి సూచించారు. సమస్యాత్మక గ్రామమైన పెద్దవడగూరు మండలం క్రిష్టిపాడులో ఆయన బుధవారం పర్యటించి గ్రామస్తులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఏఎస్‌పి మాట్లాడుతూ గ్రామంలో అందరూ సోదరభావంతో మెలగాలన్నారు. ఏవైనా సమస్యలున్నా వాటికి చట్ట పరిధిలో పరిష్కార మార్గాలు ఆలోచించాలన్నారు. అంతేగాని ప్రతి సమస్యకు గొడవే పరిష్కారం అనుకుంటే అందరూ జైళ్లో వుంటారన్నారు. జైలు శిక్ష అనుభవించి మీరు బయటకు వచ్చేసరికి మీకున్న వయసు అయిపోతుందని, మీ పిల్లల భవిష్యత్తు దెబ్బతింటుందని కావునా ప్రతిదీ చట్ట పరిధిలో పరిష్కరించుకోవాలన్నారు. ఇంకా ఏవైనా మీకు సమస్యలు వుంటే పోలీస్‌స్టేషన్‌కు వచ్చి మీ సమస్యలను పరిష్కరించుకోవచ్చున్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామం నుండి ఎటువంటి గొడవగాని సమస్యలు గాని లేకుండా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరగడానికి ప్రజలందరూ సహకరించాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో పెద్దవడగూరు సిఐ రామసుబ్బయ్య, ఎస్ఐ ఆంజనేయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రేషన్ షాప్ డీలర్లకు స్మార్ట్ మిషన్లు పంపిణీ



స్మార్ట్ మిషన్లను అందచేస్తున్న తహాశీల్దార్ సోమశేఖర్

తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

పట్టణంలోని తహాశీల్దార్ కార్యాలయంలో బుధవారం తహాశీల్దార్ సోమశేఖర్, సిఎస్‌డిటి మల్లేష్‌లు మున్సిపల్‌వైస్‌చైర్మన్లు, కౌన్సిలర్ల ఆధ్వర్యంలో రేషన్‌షాపు డీలర్లకు నూతన స్మార్ట్ మిషన్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు డీలర్లకు స్మార్ట్ మిషన్లను పంపిణీ చేసినట్లు అధికారులు తెలిపారు.

## వధూవరులను ఆశీర్వదించిన బాణా నాగేశ్వర్‌రెడ్డి



వధూవరులను ఆశీర్వదిస్తున్న బాణా నాగేశ్వర్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణం పుట్లూరురోడ్డులోని సత్యసాయి కళ్యాణమండపంలో బుధవారం జరిగిన కూచేవారిపల్లి రాజా (డిప్యూటి తహాశీల్దార్) కుమారుని వివాహ వేడుకకు ఆంధ్రప్రదేశ్ హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఆలయ చైర్మన్ బాణా నాగేశ్వర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులు నాగకుమార్, ప్రవల్లికలను ఆశీర్వదించారు.

## ఘనంగా జాతీయ సేవా దినోత్సవ

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో సెప్టెంబర్ 24న 56వ జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) స్థాపన దినోత్సవం పురస్కరించుకొని జాతీయ సేవా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సహదేవుడు అధ్యక్షత వహించగా, ప్రధాన వక్తగా రాష్ట్రపతి అవార్డు గ్రహీత, కేంద్ర యువజన శాఖ కార్యాలయం – విభాగంలో మై భారత్ రాష్ట్ర కోఆర్డినేటర్ బి.భరత్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రధాన వక్త భరత్ మాట్లాడుతూ.. కేంద్ర యువజన మంత్రిత్వ శాఖ విద్యార్థులకు కల్పిస్తున్న అవకాశాలను వివరించారు. వైస్ ప్రిన్సిపాల్ సహదేవుడు మాట్లాడుతూ.. కళాశాల విద్యార్థులు పరిసరాల పరిశుభ్రత, గ్రామాలను దత్తత తీసుకోవడం, రక్తదాన శిబిరాలు నిర్వహించడం వంటి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని ప్రజలలో మంచి గుర్తింపు పొందారని తెలిపారు. విద్యార్థి సి.తిప్పేస్వామి సియాచిన్ పర్యటనకు ఎంపికగా, మరో విద్యార్థి పీ.అజయ్ కుమార్ ప్రీ–ఆర్‌డికి ఎంపికయ్యారు. ఎన్ఎస్ఎస్ క్యాంపులలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బంగారు పతకాలు, సర్టిఫికెట్లు ప్రధానం చేయబడ్డాయి. కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్–2 ప్రోగ్రాం ఆఫీసర్ విష్ణు ప్రియ విద్యార్థులు సాధించిన ఘనతలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.పి.పద్మశ్రీ, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డా.టి.జితేంద్ర, అకడమిక్ కోఆర్డినేటర్ డా.ఎం.విష్ణు ప్రకాష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా.ఎం.బాలాజీ నాయక్, డా.బి.నాగభూషణం, డా.డి.సుగప్ప, శ్రీనివాసులు, నాగార్జున పాల్గొన్నారు. అలాగే ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు బి.తేజస్విని, వెంకట్ సాయి, ఫణిరాజ్, అజయ్ కుమార్, చంద్రశేఖర్, అల్తాఫ్, తేజేష్ నాయక్, సుమయ్యా, భవ్య, శర్మిలా చురుకుగా పాల్గొని తమ సహకారంతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. 56వ స్థాపన దినోత్సవం సందర్భంలో నిర్వహించబడిన ఈ కార్యక్రమం, కళాశాల ఎన్ఎస్ఎస్ కార్యకలాపాల విజయోత్సాహాన్ని ప్రతిబింబించింది.

## చంద్రఘంటదేవి అలంకారంలో పార్వతీదేవి

తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త




శ్రీరాజరాజేశ్వదేవిని చంద్రఘంటదేవిగా అలంకరించిన దృశ్యం

దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయంలో కొలువుదీరిన శ్రీ రాజరాజేశ్వరి దేవి అమ్మవారు బుధవారం చంద్రఘంటదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మలు అమ్మవారికి కుంకుమార్చనలు, మహామంగళహారతి తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే అమ్మవారిని చంద్రఘంటదేవిగా అలంకరించారు. పెద్దఎత్తున భక్తులకు ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు.

## శ్రీగాయత్రిదేవి అలంకారంలో అమ్మవారు

తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త



దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని సంజీవనగర్ జీరోరోడ్డులో వెలసిన శ్రీవేదమాతగాయత్రిదేవి అమ్మవారు బుధవారం శ్రీగాయత్రిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే అమ్మవారిని శ్రీగాయత్రిదేవిగా అలంకరించారు. పెద్దఎత్తున భక్తులకు ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణను కలిసిన ఎమ్మెల్యే జె.సి



ఎమ్మెల్యే బాలకృష్ణతో ఎమ్మెల్యే జె.సి

తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

అసెంబ్లీ హాల్‌లో బుధవారం ప్రముఖ సినీనటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణను తాడిపత్రి ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి ప్రత్యేకంగా కలిశారు. ఎమ్మెల్యే బాలకృష్ణను కలిసిన వారిలో కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్యకృష్ణరెడ్డి, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి వున్నారు.

## సుదర్శన్‌నాయుడుకు సన్మానం

తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త



సుదర్శన్‌నాయుడును సన్మానిస్తున్న దృశ్యం

ఆంధ్రప్రదేశ్ కమ్మ కార్పోరేషన్ డైరెక్టర్‌గా ఎన్నికైన గరికపాటి సుదర్శన్ నాయుడును బుధవారం తాడిపత్రి పట్టణంలో ఘనంగా సన్మానించారు. ఆయన సామాన్య కార్యకర్త నుండి అంచెలంచెలుగా ఎదుగుతూ కమ్మ కార్పోరేషన్ డైరెక్టర్ అయిన సందర్భంగా ఆయనను హ్యూమన్ రైట్స్ స్టేట్ కన్వీనర్ గుత్తా భాస్కరనాయుడు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పతకమూరి రవికుమార్. చెరుకూరి శ్రీనివాసులునాయుడు. తక్కల్లపల్లి పుల్లారెడ్డి.(యాదవ్) ఆదినారాయణరెడ్డిలు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రధాని నరేంద్రమోడీ చిత్రపటానికి పాలాభిషేకం



ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

జిఎస్‌టి తగ్గింపుపై హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం తాడిపత్రి పట్టణ సమీపంలోని గన్నెవారిపల్లి కాలనీలో జిల్లా కార్యవర్గ సభ్యురాలు అమరవాణి ఆధ్వర్యంలో మహిళలతో కలిసి ప్రధాని నరేంద్రమోడి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యులు మరియు కర్నూల్ ఇన్‌చార్జ్ అంకాల్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మైదుకూరు ఆంజనేయులు మాట్లాడుతూ జిఎస్‌టి తగ్గింపు వల్ల పేద మధ్య బడుగు ప్రజలకు లబ్ది చేకూరుతుదన్నారు. అలాగే మహిళలు తమ ఆరోగ్యాన్ని, పిల్లల ఆరోగ్యాన్ని కూడా సంరక్షించుకుని భారతదేశాన్ని ఆరోగ్యవంతమైన దేశంగా తీర్చిదిద్దాలని, మహిళల సంక్షేమ పథకాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ అసెంబ్లీ కన్వీనర్ చవ్వా రంగనాథరెడ్డి, మాజీ రూరల్ అధ్యక్షులు రాంబాబు, తాడిపత్రి పట్టణ అధ్యక్షులు చెన్నా రంగనాయకులు, ప్రధాన కార్యదర్శి ఓబిరెడ్డి, శివాసంజీవరాయుడు, ఈశ్వరయ్య, వంశీ, తేజ, ఆనంద్‌రెడ్డి, ఆనంద్‌రావు, అమరావతి, రాజారెడ్డి, కాలనీ ప్రజలు పాల్గొన్నారు..

## సోము వీర్రాజుకు ధన్యవాదాలు తెలిపిన రామాంజనేయులు



మాట్లాడుతున్న రామాంజనేయులు

తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

రజకులను ఎస్‌సి జాబితాలో చేర్చే విషయంపై ఎంఎల్‌సి సోము వీర్రాజు అసెంబ్లీలో ప్రస్తావించడంపై రజక కార్పోరేషన్ డైరెక్టర్ వై.రామాంజినేయులు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు. ఈ సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో రామాంజనేయులు మాట్లాడుతూ ఎంఎల్‌సి సోము వీర్రాజు అసెంబ్లీలో రజకులను ఎస్‌సి జాబితాలో చేర్చే విషయంపై 14 రాష్ట్రలు నాలుగు కేంద్ర పాలిత ప్రాంతాలు ఎస్‌సి రిజర్వేషన్ పొందుతున్నాయని, తెలుగు రాష్ట్రాల్లో కూడా రజకులను ఎస్‌సి రిజర్వేషన్ జాబితాలో చేర్చే అవకాశాన్ని పరిశీలించాలని సభలో కోరడం జరిగిందన్నారు. దీంతో సోము వీర్రాజుకు రజక కార్పోరేషన్ తరపున ఆంధ్రప్రదేశ్ రజక సంఘాల తరఫున సుబ్బరాయుడు, నాగరాజు, నాగమునయ్య, ఓబులేసు, మల్లి, రామకృష్ణ, రజక సంఘ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## బొలోరో ఢీ కొని బైక్‌పై వెళ్తున్న వ్యక్తి మృతి

నంబులపూలకుంట, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త



ప్రమాదంలో మృతి చెందిన పల్లెని గంగాధర్ నాయుడు

బొలెరో వాహనం ఢీ కొనడంతో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మండలంలో బుధవారం చోటు చేసుకుంది. భార్య పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. మండల పరిధిలోని పల్లెని వారిపల్లి గ్రామానికి చెందిన పల్లెని గంగాధర్ నాయుడు వ్యవసాయ పనుల నిమిత్తం మోటారు సైకిల్‌లో డీజిల్ తీసుకొని వస్తుండగా వెనుక నుంచి బొలెరో వాహనం ఢీ కొనడంతో అతనికి రక్తగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. నిర్లక్ష్యంగా బొలెరో వాహనం నడిపి నా భర్త మరణానికి కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని నాకు న్యాయం చేయాలని ఆమె పోలీసులకు కోరింది. వీరికి ఒక కుమార్తె, కుమారుడు ఉన్నట్లు తెలిపారు.

## కాళాపురం సమీపంలో యువకుడు అనుమానస్పద మృతి..?



అనుమానస్పద స్థితిలో మృతి చెందిన సతీష్ కుమార్ రెడ్డి.

పామిడి సెప్టెంబర్ 24: ప్రభాతవార్త

మండల పరిదిలోని జి.కొట్టాలకు చెందిన సతీష్ కుమార్ రెడ్డి (34) అనే యువకుడు అనుమానస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన కాళాపురం సమీపంలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. సంఘటనా స్థలంలో రక్తపు మడుగులో ఉన్నటువంటి సతీష్ కుమార్ రెడ్డి మెడ గొంతుపై రక్తపు గాయాలుండటం పక్కనే ద్విచక్రవాహణం పడివున్న తీరును పరిశీలించిన పలువురు ఎవరో హత్య చేసుంటారని వాఖ్యానిస్తుండటం గమనార్హం. జి.కొట్టాల కాశీవిశ్వనాథ రెడ్డి కుమారుడు సతీష్ కుమార్ రెడ్డి వైసీపీలో కీలకంగా వ్యవహరించగా ఆయన మృతికి గల కారణాలు తెలియరాలేదు. సతీష్ కుమార్ రెడ్డి మృతి ప్రమాదమా.. రాజకీయ వ్యవహారమా.. లేక వ్యక్తిగత కారణాలా.. అన్నది తేలాల్సి వుంది.

## డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌ను బెదిరించడంపై కేసు నమోదు

కదిరి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

పట్టణంలో సంచలనంగా మారిన ఘటనలో స్థానిక జాతీయ పార్టీకి చెందిన నాయకులపై భూమి డబ్బు కోసం బెదిరింపులు చేసి బ్లాక్‌మెయిల్ చేశ్యారన్న ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. పోలీసు వర్గాలు తెలిపిన మేరకు స్థానిక ప్రభుత్వ ఎస్టీ, ఎస్ఎన్ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌కు బ్లాక్ మెయిల్ చేసిన ఘనట బటయ పడింది. ప్రిన్సిపాల్ స్మిత ఫజర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఇందుకు సంబంధించిన వివరాల్లోకి వెళ్తే జాతీయ పార్టీకి చెందిన ఓ మహిళతోపాటు మరికొందరు మహిళలు ప్రిన్సిపాల్ స్మితను భూమి విషయంపై బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. బెదిరింపుల వెనుక అదే పార్టీలో పని చేస్తున్న ప్రముఖ నాయకుడు ఉండి ప్రిన్సిపాల్‌కు సంబంధించి విలువైన భూమి కబ్జా ప్రయత్నం చేసే విషయంలో కీలక పాత్ర పోషించినట్లు విమర్శలు ఉన్నాయి. ఆ నాయకుడు గతంలో అనేక వివాదాలు ఆరోపణలు ఎదుర్కొని తాజాగా మరో కేసులో ఇరుక్కున్నట్లు సమాచారం. దీంతో పోలీసులపై తరచూ ఒత్తిడి తెచ్చి తమ ప్రభావం చూపించడం, డబ్బు వసూలు చేయడం, ఆ నాయకునికి అలవాటైపోయిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. అనేక మంది ఫిర్యాదు దారులు ఇప్పటికే పోలీసులకు సాక్షాదారాలతో సహా ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ప్రస్తుతం ప్రిన్సిపాల్‌ను బెదిరించడంపై పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. అర్ధరాత్రి ప్రిన్సిపాల్ ఇంటిలోకి ఓ పార్టీకి చెందిన మహిళ, ఇతరులతో కలుపుకుని వెళ్లి బెదిరించడం చూస్తుంటే వీరి దౌర్జన్యాలు పట్టణంలో పెద్ద ఎత్తున కలకలం రేపుతున్నాయి. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని బాధితులకు న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు.

## వీధి వ్యాపారులకు పిఎం స్వా నిధి వరం



సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు బావుద్దీన్

కదిరి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

చిరు వ్యాపారులకు, వీధి వ్యాపారులకు ప్రధానమంత్రి స్వానిధి పథకం వరం లాంటిదని టిడిపి నాయకులు బావుద్దీన్ పేర్కొన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయం ఆవరణంలో లోక కళ్యాణ మేళ పథకంపై వీధి వ్యాపారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బావుద్దీన్ మాట్లాడుతూ.. పట్టణంలో 262 మంది వీధి వ్యాపారులు ఉన్నారని, వీరందరికీ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రధానమంత్రి స్వానిధి 2.0 పథకం అమలు అయ్యేలా కృషి చేస్తామన్నారు. రూ.10వేల నుంచి 50 వేల వరకు రుణాలు ఇస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ వివిఎస్ శర్మ, మున్సిపల్ వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

మండల వ్యాప్తంగా డీలర్లకు

## 9639 స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



స్మార్ట్ రేషన్ కార్డులను అందచేస్తున్న దృశ్యం

అమడగూరు, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని తహాశీల్దార్ కార్యాలయంలో బుధవారం తహాశీల్దార్ రామనాథరెడ్డి, సిఎస్‌డిటి రమాదేవి, డిప్యూటి తహాశీల్దార్ మహేశ్వర్‌రెడ్డిల ఆధ్వర్యంలో మండలంలోని 29 చౌక ధాన్యపు డీలర్లకు 9639 స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ జిఎస్‌డబ్ల్యు సిబ్బంది, డీలర్లు, కూటమి నాయకులు ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి వెళ్లి డోర్ డెలివరీ చేయాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రామకృష్ణారెడ్డి, విఆర్ఓలు, డీలర్లు పాల్గొన్నారు.

## చినగానపల్లిలో స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

అమడగూరు, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

మండలంలోని చినగానపల్లిలో వైద్యాధికారి డాక్టర్ అపర్ణ, ఐసిడిఎస్ సూపర్ వైజర్ గంగాదేవి ఆధ్వర్యంలో స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా చేపట్టిన ఈ కార్యక్రమంలో ప్రతి మహిళా ఖచ్చితంగా వైద్య పరీక్షలు చేయించుకొని ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఐసిడిఎస్ సూపర్‌వైజర్ గంగాదేవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమతుల ఆహారం తీసుకోవాలని ముఖ్యంగా మహిళలు, కిషోర బాలికలు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలన్నారు. అనంతరం మహిళలు, కిషోర బాలికలకు రక్త పరీక్షలు, బిపి, షుగర్, కాన్సర్ స్క్రీనింగ్, సంక్రమిత, అసంక్రమిత వ్యాధుల స్క్రీనింగ్, రక్తహీనత, స్త్రీ యొక్క ఆరోగ్య సమస్యలపై వైద్యపరీక్షలు నిర్వహించారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, పౌష్టికాహారం తదితర విషయాలపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడి సిబ్బంది పౌష్టికాహారంకు సంబంధించిన స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో చినగానిపల్లి ఎంపిటిసి నారాయణ, సిహెచ్ఓ ఫక్రుద్దీన్, హెల్త్ సూపర్ వైజర్లు ఇర్ఫాన్‌బాషా, ఎంఎల్‌హెచ్‌పిలు దివ్యవాణి, కార్తీక్‌రెడ్డి, భిక్షావతి, ఏఎన్ఎంలు గంగులమ్మ, మల్లీశ్వరి, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయంలో చోరీ

ఓబుళదేవరచెరువు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

మండల కేంద్రానికి సమీపంలోని యం కొత్తపల్లి బండపై వెలసిన శ్రీధర్మశాస్త అయ్యప్పస్వామి ఆలయంలో మంగళవారం రాత్రి దొంగలు చోరీకి పాల్పడ్డారు. దొంగలు ఆలయానికి వేసిన తాళాలు పగుల గొట్టి స్వామి వారి వస్త్రాలు, ఇతర వస్తులు చెల్లాచెదురు చేసి హారతి పల్లెంలోని రూ 2165 నగదుతోపాటు 50 కిలోల 2 బియ్యం బస్తాలు దోచుకువెళ్లినట్లు ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎస్సై మల్లికార్జునరెడ్డి ఆలయానికి చేరుకుని పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించి దర్యాప్తు చేస్తున్నామన్నారు.



ఆలయంలో చిందర వందరగా ← పడివున్న పూజా సామాగ్రి

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోలార్ లైట్లను ఏర్పాటు చేయాలి

- తహసిల్దార్‌కు వినతిపత్రం అందించిన మండల సిపిఐ నాయకులు



తహాశీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

నంబులపూలకుంట, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోలార్ లైట్లు ఏర్పాటు చేయాలని మండల సిపిఐ కార్యదర్శి ఎన్ రాజారెడ్డి, సిపిఐ రైతు సంఘం నాయకులు వంకమద్ధి జి రమణ, కార్యకర్తలు కలిసి బుధవారం మండల తహసిల్దార్ దేవేంద్రనాయక్‌కు వినతి పత్రం అందజేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రాత్రి వేళల్లో వైద్యం కోసం ప్రజలు వచ్చిన సమయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పలుమార్లు విద్యుత్ సరఫరా లేని సమయంలో రోగులు ఇబ్బందులు పడ్డారని ఈ సందర్భంగా వారు తహసిల్దార్‌కు వివరించారు. మండలంలో సోలార్‌కు వందలాది ఎకరాలు భూములు ఇచ్చారని అయితే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇంతవరకు సోలార్ లైట్లు ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యం చేశారని ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకుని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోలార్ లైట్లు ఏర్పాటు చేసి రోగులకు ఇబ్బందులు లేకుండా చూడాలని మండల సిపిఐ నాయకులు కోరారు.

## ప్రజలకు వచ్చే వ్యాధులపై అవగాహన సదస్సు



గర్భవతులకు పౌష్టిక ఆహార పదార్థాలు అందజేస్తున్న సిడిపిఓ వెంకట లక్ష్మమ్మ. డాక్టర్ అలేఖ్య.

నల్లచెరువు సెప్టెంబర్ 24.ప్రభాతవార్త

నల్లచెరువు మండల పరిధిలోని ఎర్రగుంట్ల పల్లి గ్రామ సచివాలయంలో బుధవారం పీహెచ్సీ వైద్య అధికారి అలేఖ్య ఆధ్వర్యంలో స్వస్థ వారి స్వశక్తి పరివార అభియాన్ కార్యక్రమం ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ జొన్న హర్షవర్ధనాయుడు. సింగల్ విండో అధ్యక్షులు వెంకటరమణ. నాగభూషణ నాయుడు. హాజరైనారు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ అలేఖ్య మాట్లాడుతూ ఓపీలు 101 మంది కి గర్భవతులకు ఎనిమిది మందికి కిషోర్ బాలికలకు ఏడు మందికి వ్యాధి నిరోధక టీకాలు ఇద్దరికీ వేయడం జరిగిందని అలాగే గ్రామ ప్రజలకు మహిళలకు వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించారు క్యాన్సర్ పై మహిళలకు వచ్చే సమస్యల ను అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించారు రక్తహీనత గురించి ఐసిడిఎస్ సిడిపిఓ వెంకట్ లక్ష్మమ్మ. తల్లి బిడ్డ క్షేమం కోసం పౌష్టిక ఆహార విలువలను తెలియపరిచారు ఈ కార్యక్రమంలో. సూపర్వైజర్ సుధాకర్. పీహెచ్ఎన్ భారతి. రెడ్డమ్మ, అంగన్వాడి సూపర్వైజర్ జయమ్మ, ఎంఎల్ బాను, సుమలత, గాయత్రి, మాధురి,ఏఎన్ఎంలు యోగేశ్వరి, లక్ష్మీనరసమ్మ, అంగన్వాడి సిబ్బంది ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

## పోలీసుల పేరు చెప్పి డబ్బులు వసూలు చేసే దళారులను నమ్మవద్దు

- సిఐ డివి నారాయణ రెడ్డి

కదిరి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

ఇటీవల కాలంలో వివిధ సమస్యలపై పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫజర్యాదుతోపాటు కొంత మంది దళారులు తమ పనులు చేయిస్తామని చెప్పి ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని, ఇలాంటి దళారులను నమ్మవద్దని పట్టణ సిఐ డివి నారాయణరెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. కొంత మంది దళారులు నిత్యం స్టేషన్ దగ్గరకు వచ్చి ఫజరార్యదు దారులకు మోసపూరిత మాటలు చెప్పి తమ స్వలాభం కోసం పై అధికారులకు తప్పుడు ఫిర్యాదులు చేయించే స్థాయికి వ ఎళ్లడం జరిగిందని, ఇప్పటికే ఇటువంటి వారిని గుర్తించి తగినచర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఫిర్యాదు దారులకు ఎటువంటి సంబంధం లేకున్నా సిఐ, ఎస్ఐతో మీ సమస్యను వారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేస్తున్నారని ఇటువంటి వారిపై నిఘా ఉంచి మా దృష్టికి వచ్చిన వారిపై కూడా కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రజలకు ఏదైనా సమస్య ఉంటే తమకు నేరుగా కాని, లేదా 100, 112కు ఫోన్ చేసి సమస్యలు తెలుపుకోవాలని, ధలారులను నమ్మవద్దని సిఐ తెలిపారు.

## అన్నపూర్ణ దేవి అలంకరణలో వాసవి కన్యకా పరమేశ్వరి

అన్నపూర్ణాదేవి, రాధా గోపాలకృష్ణ అలంకరణలో వాసవి మూలవిరాట్





నల్లచెరువు సెప్టెంబర్ 24. ప్రభాత వార్త

నల్ల చెరువు మండల లోని వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు. శరన్న నవరాత్రి ఉత్సవాలలో మూడవరోజు. భాగంగా ఆర్యవైశ్య కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో అమ్మవారికి వేద పండితులు ప్రత్యేక అభిషేకాలు అర్చనలు వివిధ పుష్ప లతో విశేష పూజలు నిర్వహించి భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం ఆర్యవైశ్య మహిళలు అమ్మవారిని దర్శించుకుని శ్లోకాలు భక్తి గీతాలతో కొలువు తీరారు. తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈరోజు అమ్మవారికి ఉభయ దారులు పడచూరి రామనాథం శెట్టి. పడచూరి ఐశ్వర్య. కుటుంబ సభ్యులు అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు.

## ఇంచార్జ్ ఎంపీడీవోకు సన్మానించిన సర్పంచ్



ఇంచార్జ్ ఎంపీడీవోకు. సన్మానిస్తున్న సర్పంచ్ నాయుడు.

నల్లచెరువు సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

మండల అభివృద్ధి కార్యాలయం నందు బుధవారం ఇంచార్జ్ ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన ఏవో రామకృష్ణకు. తలమర్లవాండ్లపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్. జొన్న హర్షవర్ధన్ నాయుడు మర్యాదపూర్వకంగా కలిసి దృశ్యాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు . ఎంపీడీవో రఘునాథ్ గుప్త. పంచాయతీ కార్యదర్శులు నరేష్ కుమార్. విజయ్. నాగేశ్వర్ రెడ్డి. శ్రీనివాసులు.మండల కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పంచ ముఖి ఆంజినేయస్వామి దేవాలయ నిర్మాణానికి భూమి పూజ చేసిన రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు



భూమి పూజ చేస్తున్న దృశ్యం

అగళి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

మండల పరిధిలోని బొమ్మాసన పల్లి గేట్ సమీపంలో పెట్రోల్ బంక్ వద్ద పంచ ముఖి ఆంజినేయస్వామి నూతన దేవాలయం నిర్మాణానికి రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి భూమిపూజ చేశారు. అదేవిధంగా పంచముఖి ఆంజినేయస్వామి విగ్రహానికి పురోహితుల చే పూజలుచేయించారు. ఈసందర్భంగా గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ.. స్వంత ఖర్చులతో రిటైర్డ్ ఐఎఫ్ఎస్ అధికారి చిక్కప్పయ్య పంచముఖి విగ్రహ నిర్మాణానికి ఆలయ నిర్మాణానికి పూనుకోవడం గొప్ప విషయమన్నారు. ప్రతి గ్రామంలోనూ గుడి, బడి తప్పనిసరిగా ఉండాలని అందులో భాగంగానే దేవాలయ నిర్మాణానికి పూనుకున్నారని, గ్రామాల్లో దేవాలయ నిర్మాణాలను చేపడితే ప్రజలుభక్తి మార్గంలోకిమరలుతారని, భక్తి మార్గంలోఉంటే సుఖ శాంతులు, మంచి వర్షాలు ఎలాంటి అలజడి లేకుండా గ్రామాలు ప్రశాంతంగా ఉంటాయని గుండుమల తిప్పేస్వామి అన్నారు. ఈ భూమి పూజ కార్యక్రమానికి వచ్చిన గుండుమల తిప్పేస్వామిని జడ్పిటిసి ఉమేష్‌ను రిటైర్డ్ ఐఎఫ్ఎస్ అధికారి చిక్కప్పయ్య ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రేణుకా కామరాజు, జడ ఇపటిసి ఉమేష్, కన్వీనర్ తిప్పేస్వామి, జయరామ్, ఎంపిటిసి చంద్రప్ప, భూతరాజు, సింగిల్ విండో అధ్యక్షులు కుమారస్వామి, సర్పంచు రంగప్ప, మాజీ సర్పంచు శివలింగప్ప, మంజునాథ్, మల్లేష్, నాగరాజు, కృష్ణప్ప, లింగరాజు, రఘు, సన్నప్ప, సక్రప్ప, నందీష్, గురునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## సొంత ఖర్చులతో రోడ్డును మరమ్మత్తులు చేయించిన జడ్పిటిసి

అగళి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త



రోడ్డును మరమ్మత్తు చేయించిన దృశ్యం

ఆ రోడ్డులో తిరగడానికి అధ్వానంగా ఉండటంతోపాటు వాహనాలను తోలని పరిస్థితి. ముళ్ల మొక్కలు, పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి అధ్వానంగా ఉన్న రోడ్డును జడ ఇపటిసి ఉమేష్ తన సొంత ఖర్చులతో జెసిబినిపెట్టి కంప చెట్లను, పిచ్చి మొక్కలను తొలగించడంతోపాటు గుంతలను సరి చేసి మట్టిని తోలించడంతో ఆ రోడ్డు బాగుపడింది. రోడ్డును బాగు చేయించినందుకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. జడ్పిటిసి వెంట తిప్పన్న, రామకృష్ణప్ప, శ్రీరామ్, డాబా రంగ, మంజునాథ్, ఓంకార్, రంగనాథ్, తదితరులు ఉన్నారు.

## నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చి దిద్దాలన్నదే లక్ష్యం

రామగిరి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త




మాట్లాడుతున్న వయోజన విద్య పర్యవేక్షకులు

2029 సంవత్సరంలోపు రాష్ట్రంలో సంపూర్ణ అక్షరాస్యత సాధించడంలో భాగంగా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చి దిద్దాలన్నదే వయోజన విద్య పర్యవేక్షకులు వెంకటరమణ అన్నారు. బుధవారం మండలతంలోని వెలుగు కార్యాలయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన ఉల్లాస్ అక్షర ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వయోజన విద్య, డీఆర్‌డిఏ, ఎన్ఆర్‌జిఎస్ శాఖల ఆధ్వర్యంలో మండలంలో 1900 మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చి దిద్దాలన్నదే మన లక్ష్యంగా ఉండాలన్నారు. పురుషులను అధ్యాపకులుగా గుర్తించి ప్రతి పది మందికి ఒక వాలెంటీర్‌ను ఏర్పాటు చేసి సాయంత్రం వేళ చదువు చెప్పించాలన్నారు. అదే విధంగా మహిళ సంఘాల సభ్యులకు కూడా పని చేసి తమ పరిధిలోని వయోజనులందరిని అక్షరాస్యులుగా తీర్చి దిద్దాలన్నారు. వయోజనులకు బోధించే విద్యా విధానం గురించి వాలెంటీర్లకు అవగాహన కల్పించి అక్షర ఆంధ్ర వాచకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బాలకృష్ణుడు, ఎంఈఓ ప్రకాష్, ఏపిఎం అనసూయమ్మ, ఏపిఓ శంకర్, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సుకన్య, వెలుగు సిసిలు, అకౌంటెంట్లు, యానిమేటర్లు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, అక్షర ఆంధ్రవాలెంటీర్లు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా రహదారిపై రంధ్రం

వజ్రకరూరు సెప్టెంబర్ 24 ప్రభాతవార్త



రహదారిపై ఉన్న రంధ్రానికి ముళ్ళకంపను కంచెగా ఏర్పాటు చేసిన దృశ్యం

ఉరవకొండ గుంతకల్లుకు వెళ్లే ప్రధాన రహదారిలోగడే హోతూరు చెక్ డ్యాం వద్ద రహదారిపై ఏర్పడిన రంధ్రం ప్రమాదకరంగా మారింది. దీనిని గమనించిన స్థానికులు కొందరు ముళ్ళకంపలతో కంచెను ఏర్పాటు చేశారు. రాత్రి సమయాలలో ఈ దారి గుండా ప్రయాణించే వాహనదారులు ఏమాత్రం ఏమరపాటుగా ఉన్నా పక్కనే ఉన్న కాలవలోకి పడి ప్రమాదానికి గురయ్యే అవకాశాలు ఉన్నాయి. రహదారుల భద్రతలను పర్యవేక్షించాల్సిన అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించకుండా నాలుగు గోడలకే పరిమితం అ అవుతుండటంతో రహదారుల స్థితిగతులు వారికి తెలియడం లేదు. ఏవైనా ప్రమాదాలు జరిగినప్పుడు హడావిడి చేయడం తప్ప, ప్రమాదాలు జరుగుతున్న చూడవలసిన బాధ్యత తమది కాదన్నట్టుగా అధికారులు వ్యవహరిస్తున్నారు. రాత్రి సమయాలలో పలువురు ద్విచక్ర వాహనదారులు పరిసర ప్రాంతంలో అదుపుతప్పి కింద పడి గాయాల పాలైన సంఘటనలు ఉన్నాయి . ప్రజా ప్రతినిధులు ఉన్నతాధికారులు స్పందించి రహదారిపై ఉన్నటువంటి పూడ్చి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత వారిపై ఉందని ప్రజలు కోరుతున్నారు.

## " పత్తి" ప్రమాణ స్వీకారంలో... గోరంట్ల జన సైనికుడు సంతోష్.

గోరంట్ల సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా జనసేన నేత పుట్టపర్తి నియోజకవర్గ ఇన్చార్జి పత్తి చంద్రశేఖర్ ప్రమాణస్వీకార కార్యక్రమాల్లో గోరంట్ల మండల జనసేన పార్టీ అధ్యక్షులు సంతోష్ కుమార్ పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బుధవారం విజయవాడలోని ఫార్మర్ ట్రైనింగ్ సెంటర్లో జరిగిన కార్యక్రమాల్లో సంతోష్ పాల్గొని రాష్ట్ర డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేసిన పత్తి చంద్రశేఖరకు పుష్పగుచ్చం అందజేసి అభినందించారు.



బాధ్యతలు స్వీకరించిన పత్తి చంద్రకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న సంతోష్.

## మహిళల ఆరోగ్యం పై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ



మహిళలకు సూచనలు ఇస్తున్న వైద్యులు

వజ్రకరూరు సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

మండలం లోని చాబాల గ్రామంలో విలేజ్ హెల్త్ కేంద్రం నందు స్వస్థ నరీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఈనెల 17వ తేదీ నుంచి అక్టోబర్ రెండవ తేదీ వరకు నిర్వహించినట్లు వైద్యాధికారిని పద్మ తెలిపారు. మహిళలకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మహిళల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఎప్పటికప్పుడు స్థానిక ఆసుపత్రులలో ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. క్యాన్సర్ వారిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లెల జగదష్, ఆరోగ్య విస్తరణ అధికారి విజయ్ కుమార్, సూపర్వైజర్ సరోజమ్మ,, ఆరోగ్య కార్యకర్తలు , పావని, వరలక్ష్మి, చంద్ర, అంగన్వాడి కార్యకర్తలు చంద్రమణి, సోమేశ్వరి, శశికళ, సరోజ, ఆశా కార్యకర్తలు లింగమ్మ, ధనలక్ష్మి, మల్లిక గ్రామ ప్రజలు తదితరులుపాల్గొన్నారు

## విజయదశమి వేడుకలను ఘనంగా నిర్వహించుకుందాం

తాడిమర్రి సెప్టెంబర్ 24 (ప్రభాతవార్త)




సమావేశంలో పాల్గొన్న బిజెపి, ఆర్ఎస్ఎస్ నాయకులు

రాష్ట్రీయ స్వయం సేవక్ (ఆర్ఎస్ఎస్) శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని వచ్చే నెల మొదటి వారంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న విజయదశమి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆర్ఎస్ఎస్ జిల్లా సహకార్య వహ్ శరత్ బాబు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో ఆర్ఎస్ఎస్, బిజెపి, నాయకులు కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి మండలంలోని పది పంచాయతీల పరిధిలో నుండి సుమారు 40 మంది హిందూ బంధువులు హాజరయ్యారు. ఈ సందర్భంగా శరత్ బాబు మాట్లాడుతూ విజయదశమి పండుగ సందర్భంగా ఘన వేస్ ఆర్ఎస్ఎస్ యూనిఫామ్ ధరించి పెద్ద సంఖ్యలో ఉత్సవాల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల కన్వీనర్ దేవర రామ్మోహన్, ఉపాధ్యక్షులు అనుగుత్తి రమణ, చెంచు గాల్ల రామాంజనేయులు, ఆర్వేటి గంగాధర్, ఆర్వేటి ఆనంద్, చింతల వన్నూర్ రెడ్డి, చంద్రబాబు నాయుడు, శ్రీనివాసులు, పోతలయ్య, అరవింద్, బిల్లే చంద్ర, కొంక నాగార్జున, తేజ, ఆర్ఎస్ఎస్ కార్యకర్త ముసుగు సాయి మనోజ్, సూరి, ఆదినారాయణ, నాగభూషణ, నరేష్, రాజశేఖర్ నాయుడు, ఆరువేటి ప్రదీప్, శంకర్ రెడ్డి, ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## అమరాపురంలోఆధార్ సెంటర్ ప్రారంభం

అమరాపురం సెప్టెంబర్ 24 ప్రభాతవార్త



ప్రారంభోత్సవ దృశ్యం

అమరావురం మండల కేంద్రం లోని దక్షిణ గొల్ల హట్టి సమీపం లోని ప్రాథమిక వ్యవసాయ సహకార కార్యాలయం ప్రక్కన బుధవారం మరియు అమరావురం తహసిల్దార్ లక్ష్మీనరసింహం ,మండల కన్వీనర్ కృష్ణమూర్తి ,సింగలు విండో అధ్యక్షుడు గణేష్, మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు,మాజీ కన్వీనర్ శివరుద్రప్ప, మండల క్లస్టర్ కన్వీనర్ నవీన్ కుమార్,సీనియర్ నాయకులు మారుతి ప్రసాద్, దాదా పీర్ లు ప్రారంభించారు. అమరాపురం మండలప్రజలకు మండల కేంద్రంలో ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయడం ద్వారా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు పేర్కొన్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో ఉన్న ఆధార్ సెంటర్ ను రద్దు చేయడం ద్వారా ప్రజలు ఎంతో ఇబ్బందులకు గురైనట్లు కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత ఆధార్ సేవా కేంద్రం లేకపోవడంతో ప్రజల ఇబ్బందులను గుర్తించి నేడు ఆధార్ సెంటర్ ను ప్రభుత్వంప్రారంభించడం జరిగిందని ముఖ్య అతిథులు వివరించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు రఘు, డీలర్ సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామ, పులి కుంట రాజు,వలస వాల్మీకి మంజునాథ్ ,పంచాయతీ కన్వీనర్ బిఎస్ నాగరాజు ,మండల కో కన్వీనర్ చెన్నప్ప, తమ్మడేపల్లి నాగరాజ్ మాజీ సర్పంచులు శకనప్ప చంద్రశేఖర్ గౌడ్ ఆధార్ సేవ కేంద్రం నిర్వాహకులు నిరంజన్ తదితరులు పాల్గొన్నారు. విచ్చేసిన ప్రముఖులకు ఘనంగా సన్మానం చేశారు.

## ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్ నరసింహులు

సోమందేపల్లి సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

మండలం లోని మాగేచేరువు పంచాయతీ గ్రామంలో స్వస్థ నారి స్వ శక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం బాగుండాలని యావత్ భారత దేశం అంతా దేశ ప్రధాని నరేంద్ర మోడీ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 నుండీ అక్టోబర్ 2 వరకు హెల్త్ క్యాంప్ నిర్వహణలో భాగంగా ప్రజల ఆరోగ్య పరిస్థితి లు తెలుసుకుని వారికి డాక్టర్స్ ద్వారా ట్రీట్మెంట్ ఇవ్వడం జరుగుతుంది. పంచాయతీ సచివాలయం నందు సర్పంచ్ తీ. నరసింహులు హెల్త్ క్యాంపు పరిశీలించి ప్రజల ఆరోగ్య పరిస్థితి లు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో, డాక్టర్ ఓం కార్, సాగునీటి సంఘం అధ్యక్షులు లీ. తిమ్మయ్య, సింగల్ విండో అధ్యక్షులు పూల వెంకటేశులు,భాస్కర్, మాజీ ఙ్మీ రామాంజనేయులు, కొల్లాప్ప,ఆశా వర్కర్స్, అంగన్వాడీ సిబ్బంది,యానిమేటర్ సుబ్బమ్మ. తదితరులు పాల్గొన్నారు.

## 8 తులాల బంగారం, 23 తులాల వెండి చోరీ

బుక్కపట్నం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

మండల కేంద్రమైన బుక్కపట్నంలోని షాదీ ఖానా సమీపంలో కంసలవర సిద్ధార్థ అనే వ్యక్తి ఇంటిలో గుర్తుతెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. బాధితుడు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తన భార్య పుట్టింటికి వెళ్ళగా, తల్లికి ఆరోగ్యం సరిగా లేకపోవడంతో ఆమెను బుధవారం తెల్లవారుజామున ఆస్పత్రికి తీసుకెళ్లగా ఆ సమయంలో గుర్తుతెలియని దుండగులు చోరీకి పాల్పడినట్లు బాధితులు తెలియజేశారు. ఈ విషయం తమ పక్కింటి వాళ్ళు ఇంటి తలుపులు తెరిచి ఉండడం గమనించి తనకు సమాచారం ఇవ్వడంతో వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. తన ఇంట్లో ఉంచిన 8 తులాల బంగారు 23 తులాల వెండిని అపహరించినట్లు బాధితులు తెలియజేశారు. ఫిర్యాదు అందుకొని రంగంలో దిగిన పోలీసులు డాగ్ స్క్వాడ్, క్లూస్ టీం తో చోరీ జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ విషయమై బుక్కపట్నం ఇంచార్జ్ ఎస్సై లింగప్ప కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలను సాధించడంలో భాగస్వాములు కండి

### -సచివాలయ ఉద్యోగుల శిక్షణలో ఇంచార్జ్ ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవో



శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న ఈవోఆర్డీ పి.సతీష్‌బాబు

ఉరవకొండ, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

స్వర్ణాంధ్ర 2027 లక్ష్య సాధనలో భాగస్వాములు కావాలని ఇంచార్జ్ ఎంపీడీవో శంకర్, డిప్యూటీ ఎంపీడీవో సతీష్‌బాబు సూచించారు. పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం సచివాలయ ఉద్యోగులకు పీ4 అమలుపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు సీపీఏపీ యూనింగ్ ప్రొఫెషనల్ దిలీప్‌తో కలిసి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ ఎంపీడీవో శంకర్ మాట్లాడుతూ పీ4 కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నారని సమాజంలో అత్యున్నత స్థాయిలో ఉన్న వ్యక్తులు సంస్థలు అట్టడుగు స్థాయిలోవున్న ప్రజలను దత్తత తీసుకునేలా చూడాలన్నారు. విషయంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రత్యేక యాప్‌లో చేయాల్సిన విధి విధానాల గూర్చి అనంతపురంలో శిక్షణ పొందిన సచివాలయ ఉద్యోగులకు వివరించారు. డిప్యూటీ ఎంపీడీవో సతీష్‌బాబు మాట్లాడుతూ పీ4 కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత కల్గిన అంశాల్లో ఒకటని ఇందులో అందరూ భాగస్వాములై బాధ్యతగా విధులు నిర్వంచాలని సూచించారు. ఈ సందర్భంగా వివిధ సర్వేల ప్రగతిపై సమీక్ష నిర్వహించారు.

## ఇంటింటి చెత్త సేకరణ పకడ్బందీగా నిర్వహించాలి

### -క్షేత్రస్థాయిలో తనిఖీ చేసిన ఇంచార్జ్ ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవో, కార్యదర్శి



ఇంటింటికీ తడి, పొడి చెత్త సేకరణను పర్యవేక్షిస్తున్న ఇంచార్జ్ ఎంపీడీవో శంకర్, పంచాయతీ కార్యదర్శి గౌస్‌సాహెబ్



క్లాప్ మిత్రలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

ఉరవకొండ, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

ఇంటింటికీ చెత్త సేకరణ పకడ్బందీగా నిర్వహించాలని ఇంచార్జ్ ఎంపీడీవో శంకర్, డిప్యూటీ ఎంపీడీవో సతీష్‌బాబు, మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి గౌస్‌సాహెబ్ ఆదేశించారు. పట్టణంలోని పార్కు ఆంజినేయస్వామి గుడి, 11వ వార్డు, కొండప్పబావి వీధి తదితర ప్రాంతాల్లో బుధవారం ఉదయం పర్యటించిన వారు ఇంటింటికీ చెత్త సేకరణను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చెత్త సేకరణ జరుగుతున్న తీరుపై ప్రజలతో ఆరా తీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంటి నుంచి తడి, పొడి చెత్తను వేరుగా సేకరించాలని ఈక్రమంలోనే ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. హరిత రాయబారులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యతన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ మండల కో ఆర్డినేటర్ జయప్రకాష్‌గౌడ్, మేస్త్రీలు పాల్గొన్నారు.

**హరిత రాయబారులకు వైద్య పరీక్షలు :** పట్టణంలోని 50 పడకల ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో బుధవారం మేజర్ గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న హరిత రాయబారులకు వైద్యాధి కారి డాక్టర్ ఎన్.వి.ఎస్.చౌదరి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. స్వచ్ఛతహీ సేవ కార్యక్రమంలో భాగంగా హరిత రాయబారుల ఆరోగ్య పరిరక్షణకై వైద్య పరీక్షలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో శంకర్, డిప్యూటీ ఎంపీడీవో సతీష్‌బాబు, పంచాయతీ కార్యదర్శి గౌస్‌సాహెబ్ పాల్గొన్నారు.

## గర్భవతులు పౌష్టిక ఆహారం తీసుకోవాలి

శ్రీ సత్య సాయి జిల్లా (వైద్యము) సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:



మహిళలకు పౌష్టికాహార విలువలు గురించి వివరిస్తున్న దృశ్యం

గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని సిడిపిఓ జయంతి పేర్కొన్నారు. బుధవారం ఎనుములపల్లి 2 అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సుజాత ఆధ్వర్యంలో పోషణ పక్వాడ బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీడీపీఓ జయంతి మాట్లాడుతూ పోషకహారం యొక్క ప్రాముఖ్యతను గురించి, మంచి ఆరోగ్యానికి దోహదపడే ఆకుకూరలు తీసుకోవాలన్నారు. గర్భవతులు ఎక్కువగా కూరగాయలు, పండ్లు, ధాన్యాలు,చిరుధాన్యాలు గురించి తల్లులకు వివరించడం జరిగిందన్నారు. గర్భవతులకు, బాలంతలకు, పిల్లలకు మునగాకు, బచ్చలి కూర, క్యారెట్, బీట్రూట్, ఆపిల్, జామ, నిమ్మ, పప్పుధాన్యాలు, రాగులు, జొన్నలు లాంటివి విరివిగా వాడాలని, చక్కెర, బియ్యం వాడకాన్ని తగ్గించాలన్నారు . ప్రతి అంగన్వాడీ కేంద్రం లో మొక్కలను పెంచి అందంగా తీర్చి దిద్దాలన్నారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ కార్యకర్తలు రామేశ్వరి, లక్ష్మీ, ఆయాలు పాల్గొన్నారు.

## అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనమిచ్చిన దుర్గాదేవి

లేపాక్షి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త



అన్నపూర్ణేశ్వరిదేవి అలంకారంలో దుర్గాదేవి

లేపాక్షి వీరభద్ర ఆలయంలో వెలసిన దుర్గాదేవి బుధవారం అన్నపూర్ణేశ్వరిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కరణం రామానందన్ ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహాశర్మ, శ్రీనివాస్‌కుమార్‌లు దుర్గాదేవి వీరభద్ర స్వాములకు అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. దుర్గాదేవిని అన్నపూర్ణాదేవిగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఈఓ నరసింహమూర్తితో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణాదేవిగా దర్శనమిచ్చిన శ్రీవాసవిమాత

గుంతకల్లు, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త



అన్నపూర్ణాదేవి అలంకారంలో శ్రీవాసవిమాత

పట్టణంలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో నిర్వహిస్తున్న నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం 3వ రోజు శ్రీవాసవిమాత అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం 7 గంటలకు గణపతి పూజ, 8 గంటలకు ఆవాహిత దేవతా పూజలు, సుందరకాండ, దేవీ సప్తశతి దేవీ భాగవతము శ్రీలక్ష్మీనారాయణ హృదయ పారాయణములు, శ్రీచక్ర పూజలు, అభిషేకాలు, బిల్వార్చన, తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం మహానివేదన, మహా మంగళహారతి పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. సాయంత్రం శ్రీనటరాజ్ నృత్యం వారిచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

## పంటలు పెట్టిన రైతులు పంట నమోదు చేయించుకోండి

### మండల వ్యవసాయ అధికారి బి. మాధురి



మాట్లాడుతున్న మండల వ్యవసాయ అధికారి బి. మాధురి.

కనగానపల్లి సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని మండల వ్యవసాయ కార్యాలయం నందు బుధవారం ఏవో బి.మాధురి మాట్లాడుతూ మండలంలో పంటలు సాగుచేసిన రైతులు తప్పనిసరిగా ఈ పంట నమోదు నమోదు చేసుకోవాలని ఆమె అన్నారు. రైతులు ప్రస్తుతం పంటల సాగు చేసిన పొలాలను జియో కోఆర్డినేట్స్ ఆధారంగా వ్యవసాయశాఖ పారదర్శకతను పెంపొందించేందుకు ప్రభుత్వం కొన్ని ముఖ్యమైన మార్గదర్శకాలను ప్రకటించిందని కొత్త మార్గదర్శకాల ప్రకారం రైతులు తమ పంటను జియో కోఆర్డినేట్ ఆధారంగా నమోదు చేయించుకోవాలని ఈ ప్రక్రియలో రైతుల పొలం వద్దే సర్వే నంబరు ఈ పంట యాప్ లో ఓపెన్ అయ్యి పంట యొక్క ఫోటో తీయడం జరుగుతుంది. రైతులు ఏ పంట వేశారో ఆ పంటకు మాత్రమే పంట నమోదు చేయించుకోవలసి ఉంటుంది. కావున రైతులందరూ గ్రామ వ్యవసాయ సహాయకులకు సహకరించి తాము వేసిన పంటలకు మాత్రమే నెలాఖరులోగా పంట నమోదు చేయించుకోవాలన్నారు. ఈ విధానం వ్యవసాయ శాఖ రంగంలో పారదర్శకతను పెంపొందించడమే కాకుండా ప్రభుత్వ సేవలను మరింత సమర్థవంతంగా అందించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. రైతులు తాము వేసిన పంటకు మాత్రమే నమోదు చేయడం ద్వారా, మార్కెటింగ్, బీమా, ప్రభుత్వ సహాయం వంటి అనేక సేవలను సులభంగా పొందగలుగుతారని ఆమె తెలిపారు.

## ముగ్గురు మట్కా బీటర్లు అరెస్ట్ - రూ.25 వేలు స్వాధీనం

గుత్తి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త



మట్కా, బీటర్లను అరెస్ట్ చేసిన దృశ్యం

గుత్తి అర్బన్ సర్కిల్ పరిధిలో బుధవారం మట్కా స్థావరాలపై ఎస్ఐ సురేష్‌బాబు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముగ్గురు మట్కా నిర్వాహకుల వద్ద నుండి నగదుతో పాటు మట్కా చీటీలను స్వాధీన పరుచుకున్నారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు అమృత్ టాకీస్ వెనుక వున్న దళితవాడలో మాతాంగి రాము, మాతాంగి ఎల్లప్ప, బెస్త రామాంజనేయులు అనే ముగ్గురు మట్కాబీటర్లను అరెస్టు చేసి వారి వద్ద నుండి 25,300 నగదు స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ దాడుల్లో ఏఎస్ఐ నాగ మాణిక్యం, హెడ్ కానిస్టేబుల్ నీలకంఠారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## మార్కెటింగ్ రంగం పై విద్యార్థులకు అవగాహన.

### జడ్పీ హైస్కూల్ హెచ్ ఎం ప్రసన్నలక్ష్మి.

కనగానపల్లి సెప్టెంబర్ 24 ప్రభాతవార్త



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ట్రైనర్ గవ్వల మల్లికార్జున

హై స్కూల్ విద్యార్థులకు చదువుల తోపాటు మార్కెటింగ్ రంగంలో రాణించేందుకు అవగాహన కల్పిస్తున్నట్లు హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ప్రసన్న లక్ష్మి తెలిపారు. మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్ విద్యార్థులకు బుధవారం సూపర్ కే మార్ట్ నందు ఆహార ప్రోడక్ట్ల వాటి ప్యాకింగ్ అలాగే సేల్స్ పై ట్రైనర్‌గవ్వలమల్లికార్జున అవగాహనకల్పించారు. చదువుతోపాటు మార్కెటింగ్ రంగం చాలా ముఖ్యమైందని విద్యార్థులు ఇప్పటినుంచే వాటిపై దృష్టి సారిస్తే మార్కెటింగ్‌రంగంలో ఎటువంటి ఆటంకంలేకుండా బాగా రాణిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## పి4 సర్వే పై శిక్షణా తరగతులు

గుడిబండ సెప్టెంబర్ 24 ప్రభాతవార్త



సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ పురోగతి పై పంచాయతీ కార్యదర్శులకు, మండల పరిధి అధికారులకు పెనుగొండ డివిజనల్ అభివృద్ధి అధికారి రామకృష్ణయ్య ఎంపీడీఓ కేశవరెడ్డి, భూరీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ రాంభూపాల్ రెడ్డి ల ఆధ్వర్యంలో ఒకరోజు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీల అభివృద్ధి వాటి సరళీకృత ఆర్థిక విధానాలను వివరించారు. పర్యావరణాన్ని పరిరక్షించే విధంగా మన పథకాలు ఉండాలని, అందరికి సురక్షితమైన మంచినీటి సరఫరాను గ్రామాలలో ఏర్పాటు చేసుకోవాలన్నారు. అలాగే గ్రామాలలో పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించే విధంగా గ్రామాలలో పేదరిక నిర్మూలన కోసం మొత్తం 17 లక్ష్యయ సాధన విధానాలను కూడా మనం ప్రవేశ పెట్టుకోవడం జరిగిందన్నారు. దీంతో సమసమాజ స్థాపన సాధ్యమవుతుందని ఆయన వివరించారు. ముందుగా విద్య కోసం మనబడి మన ఊరు అభివృద్ధికి ప్రతి ఒక్కరు నడుం కట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉండడానికి, పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ నిర్మూలనకు కృషి చేయాలని తెలిపారు. అలాగే పి4 పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పాట్నర్షిప్ కు ప్రజలను భాగస్వాములు చేసి బంగారు కుటుంబాలు ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఓలు, పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

